# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 21-05-2016**

జులై 1 నుంచి మూడు రోజుల పాటు అమెరికాలోని చికాగోలో జరిగే అమెరికన్ తెలుగు అసోసియోషన్ (ఆటా) మహాసభకు ముఖ్య అతిథిగా రావాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును ఆటా ప్రతినిధులు ఆహ్వానించారు. ఆటా వ్యవస్థాపకులు హన్మంతరెడ్డి, దామోదర్ రెడ్డి, అధ్యక్షుడు సుధాకర్, ప్రెసిడెంట్-ఎలక్ట్ కరుణాకర్, బోర్డు ఆఫ్ ట్రస్టీస్ ఏనుగు లక్ష్మణ్ తదితరులు క్యాంపు కార్యాలయంలో సీఎంని శనివారం కలిశారు. సభ కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది తెలుగు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. వారి ఆహ్వానానికి సిఎం సానుకూలంగా స్పందించారు. మంత్రి పద్మారావు, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా ఆటా ప్రతినిధులతో పాటు సిఎంను కలిశారు.

**సిపిఆర్ఓ టు సిఎం**